వాహన యోగం

విన్నకోట సుశీలాదేవి.

రామ్మూర్తికి సూపర్నెంటుగా ప్రమోషన్ వచ్చింది! ఆ విషయం వినగానే రెహమాన్ రామ్మూర్తి దగ్గరకు పరిగెట్టుకు వచ్చాడు

"సార్! నిజమేనా సార్! మీకు ప్రమోషన్ వచ్చిందిట కదా!" తనకే వచ్చినంత సంతోషంతో పొంగిపోతూ అడిగాడు.

"అవునోయ్! ఇప్పుడే తెలిసింది! మన ఆఫీసరుగారు పిలిచి చెప్పారు!" అన్నాడు రామ్మూర్తి చిరునవ్వుతో

"సార్! మీకు ప్రమోషన్ వచ్చింది గదా! నాకిక బహుమానం ఇచ్చెయ్యాలి!"

రామ్మూర్తి నవ్వాడు.

"అలాగేలేవోయ్! అప్పుడే మన వాళ్లందరూ టీపార్టీకి అరేంజ్‌మెంట్సు చేస్తున్నారు!" అన్నాడు.

"అబ్బే! నాక్కావలిసింది 'టీ' పార్టీ కాదండీ!"

"మరేమిటి?"

"సార్! అప్పుడే మర్చిపోయారా!" నిష్టూరంగా అన్నాడు రెహమాన్

"ఏమిటో చెప్పవోయ్"

"నాకు మీ సైకిలు ఇస్తానన్నారుగా సార్!" చిన్నగా అడిగాడు.

రామ్మూర్తి పెద్దగా నవ్వాడు.

"సార్! మీరు సూపర్నెంటవగానే కారు కొనుక్కుని మీ సైకిలు నాకిస్తానన్నారు మీరు సూపర్నెంటయ్యారు గదా! ఇక వెంటనే కారు కొనుక్కోండి సార్!"

అతని మాటలు వింటూ రామ్మూర్తి ఆలోచనలో పడ్డాడు

"సార్! మళ్లీ సాయంత్రం కలుస్తానండీ" రెహమాన్ వెళ్లిపోయాడు

రామ్మూర్తి అది గమనించలేదు కొద్దిసేపు ఏదో తీవ్రంగా ఆలోచించి - ఆ తర్వాత తన కెదురుగా ఉన్న ఫైళ్లను ముందుకు లాక్కున్నాడు

రామ్మూర్తి పదిహేనేళ్ల క్రితం ఆ ఆఫీసులో గుమాస్తాగా చేరాడు సరిగ్గా ఆరోజునే రెహమాన్ ఆఫీసు ప్యూనుగా వచ్చాడు. ఒకేరోజు చేరడంతోపాటు — ఒకే వీధివాళ్లు కావడంతో వాళ్లిద్దరి పరిచయం స్నేహంగా మారడానికి ఎంతో కాలం పట్టలేదు మతంగానీ, అంతస్తుగానీ వారి స్నేహానికి ప్రతిబంధకం కాలేదు రోజూ కలిసి ఆఫీసుకు వెళ్లి తిరిగొచ్చేవారు.

మొదట ఇద్దరూ కొద్దిదూరం నడిచేవారు ఆ తర్వాత రెహమాన్, రామ్మూర్తి సైకిలు వెనక కూర్చునేవాడు అది కూడా రామ్మూర్తి బలవంతంమీదే.

'రెహమాన్! రోజూ బ్రతిమాలించుకోందే సైకిలు ఎక్కవా ఏమిటి?' రామ్మూర్తి ఒక రోజు అడిగాడు

"అది కాదండీ! నాకెందుకో సిగ్గుగా వుంటుంది!"

"సిగ్గా! అదేమిటోయ్! వింతగా మాట్లాడుతున్నావ్!"

"ఏమోనండీ" మొహమాటంగా అన్నాడు

"రేపటినుండీ ఆ మొహమాటలన్నీ పక్కనపెట్టి ముందు సైకిలెక్కు" అన్నాడు రామ్మూర్తి

కానీ రెహమాన్ ఎందుకో బిడియపడేవాడు అటువంటి సందర్భంలోనే ఒకరోజు రెహమాన్ తన మనసులోని మాటను రామ్మూర్తి చెవిని వేశాడు

"సార్! నాకొక కోరిక వుందండీ!"

"ఏమిటది?"

"ఒక సైకిలు కొనుక్కోవాలనే కోరికండీ!"

రెహమాన్ చెప్పిన విషయం వినగానే అతనికీ హఠాత్తుగా తన మనసులోని కోరిక జ్ఞాపకం వచ్చింది

"నాకూ వుందోయ్ ఒక కోరిక!"

"ఏమిటి సార్ అది!" రెహమాన్ ఆత్రంగా అడిగాడు

"ఒక కారు కొనుక్కొని దాన్లో కూర్చుని హాయిగా తిరగాలని వుందోయ్!"

రెహమాన్ ఆశ్చర్యపోయాడు.

"సార్! కారు కొంటారా" అతని కంఠంలో ఆనందం తొంగిచూసింది

"అవునోయ్! ఈ వెధవ సైకిల్‌కి రోజూ ఏదో ఒక ట్రబులేనోయ్ కానీ రెహమాన్! నాలాటివాడు కారు కొనడం చాలా అసాధ్యమైన విషయం," రామ్మూర్తి విచారంగా అన్నాడు!

రామ్మూర్తి కుటుంబ విషయాలు తెలిసిన రెహమాన్ ఏమనలేకపోయాడు. కానీ తన మనసులోని మాటను రామ్మూర్తికి చెప్పకుండా వుండలేకపోయాడు.

"సార్! మీరు కారు కొనుక్కుంటే మీ సైకిలు నాకిచ్చెయ్యండి."

"సరేలేవోయ్! అలాగేలే."

రెహమాన్ పొంగిపోయాడు.

"సార్! మీకు సూపర్నెంటు ప్రమోషన్ వస్తే కారు కొనుక్కోవచ్చుగా."

రామ్మూర్తి క్షణం ఆలోచించి—

"ఆ! కొనుక్కోవచ్చు. కానీ ఆ ప్రమోషన్ రావాలిగదా" అన్నాడు.

"అల్లా దయవల్ల మీకు త్వరలోనే ప్రమోషన్ వస్తుంది సార్." రెహమాన్ నమ్మకంగా అన్నాడు.

రామ్మూర్తి నవ్వి వూరుకున్నాడు.

ఆ రోజు నుండే రెహమాన్, రామూర్తికి త్వరలో ప్రమోషన్ రావాలని దేవుడుని ప్రార్థించసాగాడు.

ఇంటికి తిరిగి వెళ్లేటప్పుడు రోడ్డుమీద పోయే కార్లని చూడడం, వాటి మంచిచెడ్డలు చర్చించుకోవడం, ప్రస్తుతం వాళ్ల దినచర్యలో ఒక భాగమైపోయింది.

"సార్! సార్! ఆ కారు చూడండి! ఎంత బాగుందో! మీకు ప్రమోషన్ రాగానే అటువంటి కారు కొనాలండీ!" అంటూ రోడ్డుమీద పోతున్న కారుని చూపేవాడు రెహమాన్.

రామ్మూర్తి అటువేపు చూసి "అవునోయ్! ఆ కారు చాలా బాగుంది! దాని పేరేమిటో!" అని అడిగేవాడు.

"అదా సార్! బహుశ 'బెంజ్' కారు అయివుంటుందండీ! దాని ఖరీదు ఎక్కువ వుండదు! కానీ చాలా బాగా పని చేస్తుందండీ!" అంటూ ఆ కారుని వర్ణించి చెప్పేవాడు.

రామ్మూర్తి ఆసక్తిగా వినేవాడు

కానీ నిజానికి రెహమాన్‌కి కార్లగురించి ఏమీ తెలీదు. అయినా తెలిసినట్లు మాట్లాడేవాడు ఇదేకాదు — ఇంకేదైనా సరే — తనకు తెలీని విషయం ఏదీ లేదన్నట్లు మాట్లాడడం అతనికి అలవాటు

ఆఫీసులో — విస్కీ దగ్గర్నించి విమానాల వరకూ — ఎవరేది మాట్లాడినా—

"ఓ! అదా సార్! దాని విషయం నన్నడగండి చెప్తాను," అంటూ చిలవలు కల్పించి చెప్పేవాడు ఇక అవతలివాడు డంగైపోయి రెహమాన్ తెలివితేటల్ని తెగ మెచ్చుకునేగాడు

"రెహమాన్! నీకు కార్ల గురించి ఎలా తెలుసోయ్!" రామ్మూర్తి ఒకరోజు అడిగాడు

"నేను ఒకప్పుడు కారు డ్రైవరుగా పని చేశాను సార్!"

"అలాగా!" రామ్మూర్తి ఆశ్చర్యపోయాడు

రెహమాన్ డ్రైవరుగా పని చేసింది నెల

రోజులు మాత్రమే అదికూడా జీప్ డ్రైవరుగా. ఆఫీసరుగారి జీప్ డ్రైవరు శెలవు పెడ్తే రెహమాన్ ఆ స్థానంలో చేరాడు డ్రైవింగ్‌లో తనకెంతో నేర్పు వుందని ఆయన్ని నమ్మించి ఆ వుద్యోగం సంపాదించాడు. కానీ ఆ నెల రోజుల్లోనే అయిదు ఏక్సిడెంట్లయ్యాయి. జీపులో పాడవని భాగమంటూ ఏదీ మిగల్లేదు

ఆ ఆఫీసరు రెహమాన్‌ని నానాతిట్లుతిట్టి, ఆ జీపు బాగుచెయ్యడానికి అయిన డబ్బుని రెహమాన్ జీతం నుండి కట్ చేశాడు కానీ ఆ విషయం రెహమాన్‌ని ఎక్కువ బాధించలేదు తను ఆఫీసరుగారి జీపుని డ్రైవ్ చేశానని అందరితో గర్వంగా చెప్పుకునేవాడు

"రెహమాన్! నువ్వు డ్రైవర్‌గా పని చేశావు కాబట్టి నీకు కార్ల గురించి బాగా తెలిసే వుంటుంది" అన్నాడు రామ్మూర్తి

"అవున్సార్! కార్ల పుట్టుపూర్వోత్తరాలన్నీ నాకు తెలుసు" గర్వంగా చెప్పాడు రెహమాన్.

"అదుగో అటు చూడు! ఆ పచ్చకారు బాగుంది కదూ! నేనూ అటువంటిదే కొంటానోయ్!" రామ్మూర్తి మరో కారుని చూపిస్తూ అడిగాడు

రెహమాన్ పెదవి విరిచాడు

"అబ్బే! అదంత బాగా పనిచేయదు సార్! మీకు మంచి కారు నేను సెలక్ట్ చేసిపెడతానండీ!"

"అలాగే" రామ్మూర్తి బాధ్యతంతా రెహమాన్ మీద పెట్టేశాడు

ఇంటికి వచ్చినా రామ్మూర్తి మనసంతా ఆ కార్ల చుట్టూనే తిరుగుతుండేది. తను కారు కొంటే దాన్ని పెట్టుకోవడానికి ఈ ఇంట్లో బొత్తిగా స్థలం లేదు. గారేజ్, పెద్ద గేటు, వున్న మరో ఇల్లుని తీసుకోవాలి కారుకి డ్రైవరుని పెట్టుకోవడం శుద్ధ దండగ! తనే డ్రైవింగ్ నేర్చుకోవడం మంచిది అయితే తను కారు కొన్నాక డ్రైవింగ్ నేర్చుకోవాలా! ముందే నేర్చుకోవడం మంచిదా? ఇలా ఆలోచించేవాడు

ఈరోజు కూడా కారు గురించి ఆలోచిస్తుండగా —

"ఏవిటండీ! అలా కూర్చున్నారు?" అంటూ రామ్మూర్తి భార్య పద్మ వచ్చి అతని ప్రక్కన కూర్చుంది.

"మరేంలేదు పద్మా! మనం కొనబోయే కారుని గురించి ఆలోచిస్తున్నాను"

ఆ మాట వినగానే పద్మ క్షణంసేపు స్తబ్దురాలైపోయింది. ఈయనకింకా ఈ పిచ్చి వదల్లేదా? ఈమధ్య ఈయన ప్రతిరోజూ, ప్రతి క్షణం కారు గురించే మాట్లాడుతున్నారు. అయినా కారు ఎలా కొందామని ఈయన వుద్దేశం? తమకేమీ ఆస్తులు లేవు ఆయన జీతం మీదే తను, ఇద్దరు పిల్లలు — బ్రతకాలి! అంతేకాక ప్రతినెలా వందరూపాయలు పల్లెటూళ్లో అన్నగారి దగ్గరున్న తల్లిదండ్రులకు పంపిస్తారు ఇక ఎలా కొంటారు కారు ఏవిటో? తన కసాధ్యమైన విషయం గురించి ఆలోచిస్తూ, ఆరోగ్యం పాడుచేసుకుంటున్నారు, అనుకుంటూ జాలిపడింది!

"పద్మా! నాకు సూపర్నెంటుగా ప్రమోషన్ వస్తే కారు కొనగలనేమో కదా!" ఆశగా అడిగాడు రామ్మూర్తి.

పద్మ మాట్లాడలేదు సూపర్నెంటు కాదు గదా, ఆఫీసరుగా ప్రమోషన్ వచ్చినా ఆయన కారు కొనలేరు అది తనకు తెలుసు అలా చెప్పి ఆయనని నిరుత్సాహ పరచలేదు అందుకే కారు గురించి చెప్పినప్పుడల్లా మౌనంగా వుండిపోతుంది, లేదా సంభాషణ మార్చేస్తుంది.

"పద్మా! రెహమాన్‌కి కార్లగురించి బాగా తెలుసు! అతడే ఒక మంచి కారు సెలక్ట్‌చేసి పెడతానన్నాడు పద్మా! కారు కొన్నాక మనం ప్రతి రోజూ షికారుకి వెళ్లాలి!"

ఇంతలో— "డాడీ! ఈ లెక్క చెప్పవూ?" అంటూ కూతురు రావడంతో రామ్మూర్తి మాటలు ఆగిపోయాయి.

రామ్మూర్తి, రెహమాన్ ఎదురు చూసిన సమయం వచ్చింది రామ్మూర్తికి సూపర్నెంటుగా ప్రమోషన్ వచ్చింది.

ఆ సాయంత్రం ఇంటికి తిరిగి వస్తున్నపుడు రెహమాన్ అన్నాడు.

"సార్! ఇక మీ కోరిక తీరినట్లేనండీ!"



ఆటోమాటిక్ రిస్ట్‌వాచ్

ధర రు. **25/** - మాత్రమే

21 జువల్స్ ఆటోమాటిక్ రిస్ట్‌వాచ్ చెయిన్ సిస్టమ్‌తోనూ మరియు 7 సంవత్సరములు గ్యారంటీతో రు 25/– లకే లభించును పోస్టేజి, ప్యాకింగ్ రు 9–95 లు అదనం

KALYAN TRADING Co. (A)

PO Lal Bigha, GAYA

డా. కె.యల్. నారాయణ

వైద్యవిద్వాన్, వైద్యాచార్య

చర్మవ్యాధులకు, స్త్రీల వ్యాధులకు, పక్షవాతం, సుఖ వ్యాధులకు, సెక్సు, నరముల బలహీనతలకు, ఆయుర్వేద చికిత్స.

పోస్టుద్వారా చికిత్స కలదు

లక్ష్మికుమారి క్లినిక్,

మెయిన్ రోడ్, తెనాలి

సినీతారలు

మీకు నచ్చే నలుగురి తారల సెక్సు ఫొటో సెట్ 10 రూ.
మీరు మెచ్చే ఒక నటి.నటుడి ఫొటో సెట్ 5 రూ.
నటీనటుల అడ్రసులగల డైరీ 2 రూ.
కావలసినవారు M.O. చేయుండి.

వై.కె.మూర్తి,
బాసగివారివీధి విజయవాడ. 2.

డా. వి. వి. కె. రావ్, BA

వైద్య విద్వాన్, వైద్యాచార్య, సెక్స్ స్పెషలిస్ట్

వివాహము వాయిదా వేయ నవసరం లేదు హస్తప్రయోగం, నరముల బలహీనత, శీఘ్రస్ఖలనములకు ఆయుర్వేద చికిత్స

పోస్టుద్వారా చికిత్స కలదు

రావూస్ క్లినిక్

టి బి రోడ్, తెనాలి

ఫోన్ 3700 & 4010

వాహనయోగం

తన కోరిక కూడా తీరబోతుందనే ఆనందం అతని మాటల్లో తొంగి చూసింది.

రామ్మూర్తి కూడా సంతోషంగానే వున్నాడు

''అవునోయ్ ! అదుగో రెహమాన్ ! అటు చూడు ! ఆ కారు ఎలా వుందంటావ్ ?'' రామ్మూర్తి అడిగాడు ఈ రోజు రామ్మూర్తి ఎంతో ధైర్యంగా రోడ్డుమీద పోతున్న కార్లను చూడసాగాడు.

కొద్దిదూరం నడిచి— ఇద్దరూ రోడ్డు ప్రక్కనున్న టీ స్టాల్‌కు వెళ్లి 'టీ' త్రాగారు. ఆ తర్వాత రామ్మూర్తి ప్రక్కగా పెట్టిన తన సైకిలు స్టాండు తియ్యబోతుంటే –

''పది పైసలకే మీ అదృష్టం తెలుసుకోండి రండి. రండయ్యా ఆలస్యం చెయ్యకండి. ఖచ్చితమైన జవాబు అబద్ధాలకి చోటు లేదు. ఒక్కసారి అడిగి చూడండి మీకే తెలుస్తుంది'' అన్న మాటలు విన్పించాయి రామ్మూర్తి అటు చూశాడు

రెహమాన్ కూడా అటువైపు చూస్తూ— ''సార్ ! ఒక్కసారి అక్కడకు వెడదాం రండి'' అన్నాడు రామ్మూర్తికి కుతూహలం కలిగింది చిలకజోశ్యం మీద

ఇద్దరూ అతడి దగ్గరకు వెళ్ళి పదిపైసలిచ్చారు ఆ వ్యక్తి పంజరం తెరిచాడు చిలక తన కెదురుగా ఉన్న అట్టల్లో ఒకటి తీసి అతడి ముందు పడేసింది అతడు తీసి చదివాడు

''త్వరలోమీకొక గొప్ప యోగం కలుగును''

అది వినగానే రామ్మూర్తి పొంగిపోయాడు ''రెహమాన్ ! విన్నావా ? నాకు యోగం పడుతుందిట ! అంటే నాకు అపూర్వ వస్తువు ప్రాప్తిస్తుం దన్న మాట !'' అన్నాడు రెహమాన్‌తో.

''అంటే ! మీరు త్వరలోనే కారుకొంటారు సార్ ! దీనికిక తిరుగులేదండీ !'' రెహమాన్ అన్నాడు

ఇద్దరూ అక్కడ నుండి కదిలి ఇంటిదారి పట్టారు

''రెహమాన్ ! కారు కొనాలంటే కనీసం పాతికవేలన్నా వుండాలేమో ?'' అన్నాడు రామ్మూర్తి మధ్యదారిలో.

''అబ్బే! అంత అవసరం లేదు సార్ పదిహేను వేలయితే చాలుతుంది.''

''అంత తక్కువలో కారు వస్తుందంటావా ?''

''మీ కెందుకండీ ! నేను చూసిపెడతాగా'' అన్నాడు రెహమాన్ ధీమాగా రామ్మూర్తికి ఆశ్చర్యం కలిగించినా, రెహమాన్ మాటలని కాదనలేకపోయాడు రెహమాన్ తలుచుకుంటే ఏదైనా సాధించగలడని రామ్మూర్తి నమ్మకం ''సరే రెహమాన్ ఇక భారమంతా నీమీదే పెట్టాను''

పట్టాలపై బస్సులు !

బస్సుల కోసం రోడ్లపై పట్టాలను నిర్మించాలని పశ్చిమ జర్మనీ ప్రభుత్వం ఆలోచిస్తున్నది దీనివలన నగరంలో బస్సులు అంతరాయం లేకుండా ఎక్కువ వేగంతో తిరగటానికి వీలుకాగలదు. దీని కోసం పశ్చిమ జర్మనీలోని క్రూప్ కంపెనీ ఫెర్రో కాంక్రీటు పద్ధతిపై పట్టాలను తయారుచేస్తున్నది.

''ఏం ఫర్వాలేదు సార్ ! మీరు నిశ్చింతగా వుండండి ! వారం రోజుల్లో మీరు కారు కొంటారు !'' అన్నాడు రెహమాన్.

ఆ రాత్రి రామ్మూర్తి ఏవేవో లెక్కలు వేశాడు. రెహమాన్ పదిహేనువేలు అన్నాడు కానీ అంతా కలిపితే ఇరవైవేలు దాటుతుంది ఇప్పటికిప్పుడు తన చేతిలో ఇరవైవేలు వుండాలి ! ప్రమోషన్ రావాలని కోరుకున్నాడు గానీ దాని వలన తనకు జీతంలో పెద్దగా పెరిగేదేమీ వుండదు ఇక కారు కొనాలంటే పి ఎఫ్ లోను తీసుకోవాలి పద్మక్కూడా తెలీకుండా తను ఇన్నాళ్ళూ కడుతున్న రికరింగ్ డిపాజిట్ మీద కూడా లోను తీసుకోవాలి ఇంతా చేస్తే అంతా, కలిపి పదివేలు అవుతాయేమో ! మిగతా డబ్బు ఎలా ?

చూద్దాంకానీ, తనకు వాహన యోగం వున్నదనీ— అదికూడా త్వరలోనేననీ చిలకజోస్యం చెప్పింది కదా ఏమవుతుందో ! అదృష్టం కలిసి వస్తే ఎక్కడినుంచైనా డబ్బు రావచ్చు ! ఏం జరుగుతుందో చూడాలి.

అనుకుంటూ కళ్ళు మూసుకున్నాడు

* * *

రెండురోజులు గడిచాయి.

ఒకరోజు సాయంత్రం, రామ్మూర్తి, రహమాన్ ఆఫీసు నుండి తిరిగొస్తున్నారు రామ్మూర్తి సైకిలు నడిపించుకొస్తుంటే – రహమాన్ ప్రక్కన నడుస్తున్నాడు.

''రెహమాన్, ఇవాళ ప్రొద్దున ఈ సైకిల్ కదలనంటూ కూర్చుందయ్యా ! కష్టపడి నడిపించుకు తెచ్చాను !'' అన్నాడు రామ్మూర్తి

''ఇంకెన్ని రోజుల్సార్, రేపో, మాపో కారు వచ్చేస్తుంది ! ఈ సైకిలు నాకిచ్చేద్దురుగానీ!''

''ఈ డొక్కు సైకిలు నీ కెందుకయ్యా''

''అబ్బెబ్బె ! అలా అనకండి ! ప్రస్తుతం ఇదే నాకు విమానం''

రామ్మూర్తి అతని మాటలు విన్పించుకోకుండా—

''రెహమాన్ ! అటు చూడు !'' అన్నాడు రెహమాన్ చూశాడు

రోడ్డు ప్రక్కగా ఎవరిదో ఇంటి ముందు ఆగి వుందొక బిస్కెట్ కలర్ కారు సాయంత్రపు

నీరెండలో మిలమిలా మెరిసిపోతోంది.

"అవున్సార్! చాలాబాగుంది" రెహమాన్ మెచ్చుకున్నాడు.

"ఒక్కసారి ఆ కారు దగ్గరికెళ్లి చూద్దాం రా!" అంటూ రామ్మూర్తి కారుకి కొంచెం దూరంలో తన సైకిలుపెట్టి స్టాండు వేశాడు.

తను కారు దగ్గరకు వెళ్లాడు రెహమాన్ కూడా అతడితోపాటు కారు దగ్గరకు వచ్చాడు ఆ కారుకి సంబంధించిన వాళ్లెవరూ ఆ చుట్టు పక్కల కన్పించలేదు

రామ్మూర్తి ముందుకు వంగి స్టీరింగుని చూస్తున్నాడు

"సార్! ఈ కార్లో రేడియో కూడావుంది చూడండి!" రెహమాన్ రేడియోమీద చెయ్యి వేశాడు

రామ్మూర్తి రేడియోని ట్యూన్ చెయ్య బోయాడు.

ఇంతలో —

ఇద్దరి బుజాలమీద రెండు చేతులు పడ్డాయి వెయ్యి టన్నుల బరువు పడినట్లు ఇద్దరూ వంగిపోయారు

"దొంగనాయాళ్లల్లారా! కారుని దొంగి లిద్దామనుకుంటున్నారా!"

"లేదు సార్! మేం దొంగలం !" రెహమాన్ మాట పూర్తి కాకుండానే మరో దెబ్బపడింది ఇద్దరికీ స్పృహ తప్పింది

తిరిగి కళ్లు తెరిచేసరికి ఎదురుగా పోలీస్ స్టేషన్ గోడలు కన్పించాయి

పోలీసు ఇనస్పెక్టరు లాఠీతో ఇద్దరినీ తట్టుతూ — "మీ రిద్దరూ కొత్త దొంగల్లా వున్నారు. ఏ వూరు నుండి వచ్చార్రా మీరు?" అన్నాడు

"వారం క్రితం రెండు కార్లు పోయాయని మనకు రిపోర్టు వచ్చింది సార్! బహుశ వాటిని కూడా వీళ్ళే దొంగిలించి వుంటారు!" కానిస్టేబుల్ ఇనస్పెక్టరుతో అంటున్నాడు

రామూర్తికి తలకొట్టేసినట్లు అయింది సిగ్గు, అవమానంతో తలెత్తలేకుండా ఉన్నాడు.

రెహమాన్ భయంతో వణికిపోతున్నాడు. "లేదు సార్! మేం దొంగలంకాదు! ఆయన సెక్షన్ సూపర్నెంటుగారు! నేను ప్యూను ని. కావాలంటే మా ఆఫీసరుగారికి ఫోను చేసి కనుక్కోండి!" ఏడుపు గొంతుతో అన్నాడు రెహమాన్.

ఇనస్పెక్టర్ నమ్మలేదు.

"అయితే కారుదగ్గిరి కెందుకెళ్లారు?"

రెహమాన్ ఏడుపు దిగమింగి సమాధానం చెప్పాడు "సార్! అయ్యగారికి ప్రమోషన్ వచ్చింది! కారు కొనుక్కోవాలనుకుంటున్నారు! ఆ కారు బాగుంది. అటువంటిది కొనాలని వుందంటే దగ్గిరికెళ్లి చూస్తున్నాం. అంతే సార్!" అన్నాడు

ఇనస్పెక్టర్ రామ్మూర్తిని పై నుండి క్రిందవరకూ చూడసాగాడు.

"ఈ కాలంలో ఎవరు దొంగలో ఎవరు దొరలో తెలీకుండా వుంది. ఏదీ మీ ఆఫీసరు నెంబరు చెప్పు!" అన్నాడు ఇనస్పెక్టర్.

రెహమాన్ చెప్పాడు.

ఇనస్పెక్టర్ ఫోను చేతిలోకి తీసుకుని డయల్ చేయసాగాడు. రెహమాన్ ఆయనవేపు ఆత్రంగా చూస్తున్నాడు రేపటినుండి ఆఫీసరు ముందు ఎలా తలెత్తుకు తిరగాలా అని ఆలోచిస్తూ మధనపడి పోతున్నాడు రామ్మూర్తి.

ఇంతలో—

"హల్లో ఇనస్పెక్టర్‌జీ! ఏంచేస్తున్నారు!" అంటూ నలభై ఏళ్ల వ్యక్తి లోపలకు వచ్చాడు

ఇనస్పెక్టర్ తలెత్తి అతనివేపు చూసి —

"డాక్టరుగారా! రండి, రండి!" అంటూ ఆహ్వానించాడు నవ్వుతూ.

డాక్టరు భానుమూర్తి కుర్చీలో కూర్చోబోతూ రామ్మూర్తిని చూసి —

"అరె! రామ్మూర్తిగారా! మీరిక్కడ వున్నారేమిటి?" అంటూ లేచి దగ్గరికొచ్చాడు.

"భానూ! ఈయన నీకు తెలుసా?" ఇనస్పెక్టర్ అడిగాడు.

"తెలియడమేమిటి! మా ఇద్దరిదీ ఎన్నో ఏళ్ల పరిచయం! ఇద్దరం ఒకే వీధిలో వుంటున్నాం వీరీమధ్యనే సూపర్నెంటుగా ప్రమోట్ అయ్యారు అంతేకాదు వీళ్ల ఆఫీసరు గారితో చెప్పి నాకొక మహోపకారం చేశారు కూడా! వీరికి నేనెంతో ఋణపడివున్నాను."

భానుమూర్తి గబగబా చెప్పాడు.

ఇనస్పెక్టర్ చేతిలోని ఫోన్‌ని తిరిగి పెట్టేశాడు.

"రామ్మూర్తిగారూ! మీరిక్కడ ఉన్నా రెందుకు? అరె! నుదుటిమీద ఈ దెబ్బలేమిటి! ఏం జరిగింది?" భానుమూర్తి ఆత్రంగా అడిగాడు

"నేను చెప్తాను వినరా!" అంటూ ఇనస్పెక్టర్ జరిగింది చెప్పాడు.

"ఎంత పొరపాటు జరిగింది. ఒరేయ్ ఇనస్పెక్టరూ! అందరినీ దొంగలుగా భావిస్తే చాలా ప్రమాదంరా! చెవులనే కాదు కళ్లనీ వుపయోగించడం నేర్చుకో!" అన్నాడు భానుమూర్తి.

"అదికాదురా ఆ కారుగలాయన చాలా నమ్మించాడు"

"ఇంతకీ ఆయనేడీ?"

"లేదు! నెంబరిచ్చి వెళ్లిపోయాడు"

"సరే! జరిగిందేదో జరిగింది, నేను రామ్మూర్తిగారిని వాళ్లింటి దగ్గర దింపివస్తాను"

"సరే!" ఇనస్పెక్టర్ రామ్మూర్తి వేపు చూస్తూ — "సారీ! రామ్మూర్తిగారూ! పొరపాటయింది ఏమీ అనుకోకండి" అన్నాడు

రామ్మూర్తి మాట్లాడలేదు అతనింకా షాక్‌నుండి తేరుకోలేదు. రెహమాన్‌కి మాత్రం చాలా ఆనందంగా వుంది. "డాక్టరుగారి పుణ్యమా అని ఆపద నుండి బయటపడ్డాం. లేకపోతే ఎంత గొడవయి పోయేదో," అను కున్నాడు.

భానుమూర్తి తన కారు దగ్గరకు వచ్చి — వెనక డోర్‌తీశాడు "ఎక్కండి మూర్తిగారూ," అన్నాడు.

రామ్మూర్తి, రెహమాన్ ఎక్కారు.

భానుమూర్తి వాళ్లను మొదట తన డిస్పెన్సరీకి తీసుకెళ్లి దెబ్బలు తగిలిన చోట



ధర్మపథం.

బులుసు వేంకటరమణయ్య

మనః పరిశీలన

పెద్దవారి మనస్సు ఎటువంటిదో, వారి ప్రవర్తన వల్లనే తెలుసుకోవచ్చును. మంచి వారి మనస్తత్వాన్ని తెలుసుకోవడం కొంత కష్టమే! వారు కఠిన పరీక్షలకు నిలిచి ఉన్నప్పుడే యదార్ధ స్థితి బయట పడుతుంది మొదట కష్టాలు పడినా, అట్టి పరీక్షలకు నిలిచిన వారికి భగవంతుడు మేలు కలిగిస్తాడు

పూర్వం సుశీల అనే ఉత్తమురాలుండేది ఆమెకు దైవభక్తితోపాటు పతిభక్తి, అతిధుల యందు ఆదరమూఎక్కువ తనకు లేకపోయినా అతిధిని తృప్తిపరచాలనే గట్టిసంకల్పం ఆమెది ఆమె భర్త పిసినిగొట్టులలో పిసినిగొట్టు ఇతరుల దగ్గర్నుంచి తృణమైనా రాబట్టడానికే చూస్తాడు కాని ఖర్చు చెయ్యడు. పై చోట్ల భోజనం చేస్తూ, భార్య తిండికి కాలబత్తెంగా ముక్కిపోయిన బియ్యం ఇచ్చేవాడు. ఆమెకు ఎప్పుడూ సగంకడుపుకే తిండి. ఎక్కువ వడ్డీకి అప్పులిచ్చి డబ్బుదాగా కూడబెట్టేవాడు. అప్పుల కోసంఇతరులు అతనికిరకరకాల తినుబండారాలు బహూకరించేవారు. భార్యకు తెలియకుండా వాటిని అటకమీద దాచుకునేవాడు అది కనిపెట్టినా ఆమె వాటిని ముట్టుకునేదికాదు

ఒకనాటి ఉదయం అతడు గ్రామాంతరం పోతూ, రెండు, మూడు రోజులవరకూ రాననీ, కాలబత్తెంకంటే ఎక్కువ ఖర్చు చెయ్యవద్దనీ, గట్టిగా చెప్పి వెళ్లాడు అప్పుడొక పొట్టి బ్రహ్మచారి వచ్చి "అమ్మా! సహచరులతో తీర్థయాత్రకు బయలు దేరినాను నిన్నటినుంచీ తిండిలేదు. ఆకలివల్ల అడుగు ముందుకు పడలేదు. మా వాళ్లు ముందుకు సాగిపోయారు కడుపు దహించుకు పోతున్నది కాస్త అన్నంపెట్టి, ఇన్ని నీళ్లు ఇయ్యి" అని అడిగాడు. అతని అవస్థకు జాలిపడి, సుశీల భర్త విధించబోయే శిక్షకు సిద్ధపడి, అతని ఆకలే తీర్చుటకు సిద్ధపడి కొంచెంసేపు ఆగితే వంటచేసి అన్నం పెట్టెద నని చెప్పినది అతడు, ఒక్క క్షణం కూడా ఆగలేననీ, ప్రాణాలు పోతున్నాయనీ, కాస్త చలిది అన్నమున్నా పెట్టి ప్రాణాలు నిలపాలని ప్రాధేయపడ్డాడు. ఆమె, తాను రెండు, మూడు పూటల తినడానికి ఉంచుకున్న చల్ది అన్నం, పెరుగుపోసి, అతనికి పెట్టింది ఆ వటువు ఒక్క క్షణంలో దానిని తినిచేసి, 'ఆకలి కొంచెమైనా తీరలేదనీ, ఇంకా ఏమైనా ఉంటే పెట్టాలనీ, అడిగాడు. సుశీల "మరి అన్నం లేదు భక్ష్యాలున్నాయి" అన్నది. "అయితే మరీ మంచిది. తె"మ్మన్నాడు ఆ వటువు. తన భర్త అటకమీద దాచి ఉంచిన భక్ష్యాలు ఆమె తెచ్చి ఇచ్చింది. అతడు క్షణంలో వాటిని ఖాళీచేసి ఆకలి తీరలేదని మొగం వేలవేశాడు. అతడు ఆ వేషంతో ఆమెను పరీక్షింపవచ్చిన శ్రీహరి కాని, మరొకడు కాడు. ఆమె, ఆ వ్యక్తి సామాన్య మానవుడు కాదని గ్రహించి "ఉండండి. వేగంగా వంటచేసి పెడతా"నని సమ్మతింపజేసి, అగ్నిదేవుని ప్రార్థించగా, ఆమె పాతివ్రత్య ప్రభావంవల్ల వంట యింట్లో సమృద్ధిగా సర్వ పదార్థాలూ సిద్ధమైనవి. అప్పుడు మాయావటువు శ్రీకృష్ణుడుగా మారి, ఆమె భక్తికీ, ఆతిధ్యానికీ ఎంతో మెచ్చుకుని "ఓ పతివ్రతా! నీ సహనభావానికీ, ఆదరణకూ, భక్తికీ చాలా సంతోషించాను. నిన్ను పరీక్షించడానికే మాయా వటుడనై వచ్చాను ఇకమీద నీ భర్త నిన్నెంతో గౌరవంగా చూస్తూ, త్యాగపరాయణుడై ఉంటాడు– మీరు కలకాలం సుఖంగా ఉండి, పుత్ర పౌత్రులతోనూ, సిరిసంపదలతోనూ ఆనందిస్తూ, అంతమునందు నా సాన్నిధ్యాన్ని పొందగలరు. నీ విందు శబరివిందుకన్నా, ద్రౌపది విందుకన్నా నన్నెంతో ఆకర్షించింది" అని చెప్పి అంతర్థానం పొందాడు.

సుశీల అట్టి కఠిన పరీక్షలకు నిలిచి ఉండుట వల్లనే భగవదనుగ్రహాన్ని పొందగలిగినది. ★

వాహనయోగం

మందువేసి కట్లు కట్టాడు. ఆ తర్వాత రామ్మూర్తి ఇంటి దగ్గరికి తీసుకెళ్లాడు

రామ్మూర్తి, రెహమాన్ కారు దిగి ఆయనకి కృతజ్ఞతలు చెప్పారు కారు కదిలి పోయింది

పద్మ కారు చప్పుడు విని గుమ్మం దగ్గిరికి వచ్చింది

"ఎవరిదండీ ఆ కారు?" అంది లోపలి కొస్తున్న భర్తని చూస్తూ.

"మనది మాత్రం కాదులే" చిరాకు పడుతూ లోపలకు వచ్చాడు రామ్మూర్తి

"ఆదేమిటండీ ఆ కట్లేమిటి? ఏమయింది?" పద్మ కంగారుగా అడిగింది

సమాధానం చెప్పకుండా రామ్మూర్తి కుర్చీలో కూర్చున్నాడు

"అయ్యగారి సైకలుకి యాక్సిడెంటయిందమ్మా!" అన్నాడు రెహమాన్

"ఏం ప్రమాదం లేదుగదా!" అంది రామ్మూర్తి నుదుటిమీద చెయ్యి వేసి

"ఏం లేదులే!" అన్నాడు రామ్మూర్తి కుర్చీలో వెనక్కివాలి కళ్లు మూసుకుంటూ.

"ఇంతకీ మీ సైకిలేదీ?" అడిగింది పద్మ

రామ్మూర్తి వులిక్కిపడి కళ్లు తెరిచాడు

"అవును! తన సైకిలేదీ? ఆ కారు దగ్గరే స్టాండువేసి నిలిపాడు! నలుగురూ తిరిగే రోడ్డు అది ఇంకా వుంటుందా?" అనుకుంటూ రెహమాన్ వేపు చూశాడు.

రెహమాన్ అతని చూపుల్లోని భావాన్ని గ్రహించి "సార్! ఆ సైకిలుని నేనిప్పుడే తీసుకొస్తాను" అంటూ వెళ్లిపోయాడు.

కానీ అతడా రాత్రి మళ్లా రాలేదు రామ్మూర్తి తనకిక సైకిలు లేదని నిర్ధారించుకున్నాడు

* * *

మర్నాడు వుదయం తొమ్మిదిగంటలకు రెహమాన్ రామ్మూర్తి దగ్గరకు వచ్చాడు.

రామ్మూర్తి పద్మతో చెప్పి ఆఫీసుకు బయలుదేరాడు ఇద్దరూ మౌనంగా నడవసాగారు

"సార్! మీ సైకిలు కన్పించలేదండీ" రెహమాన్ మెల్లగా చెప్పాడు.

రామ్మూర్తి మాట్లాడలేదు.

ఇద్దరూ పదిగజాల దూరంలో వున్న బస్సుస్టాపుకి వచ్చారు. బస్సు రెడీగా వుంది. ఇద్దరూ బస్సు ఎక్కారు.

"పదిపైసలకే మీ అదృష్టం తెలుసుకోండి రండి సార్! రండి!" మాటలు విన్పించి రామ్మూర్తి కిటికీలో నుండి బయటికి చూసాడు.

అతని మనస్సులో ఏదో భావం తళుక్కుమంది హఠాత్తుగా అన్నాడు–

"రెహమాన్, మనకు దిగులెందుకయ్యా! మనం కోరుకున్నట్లుగానే మనకు వాహన యోగం పట్టింది కదా! లక్షరూపాయలు ఖరీదు చేసే ఈ బస్సులో రోజూ ఎక్కి ఆఫీసుకెళ్లడం నిజంగా ఎంత అదృష్టమో తెలుసా!" అని నవ్వాడు.

కానీ రెహమాన్ నవ్వలేకపోయాడు. అతని కళ్లముందు రామ్మూర్తి సైకిలు మెదుల్తోంది

"ప్చ్! వాహన యోగం!" అనుకున్నాడు రెహమాన్ విచారంగా. ★